క్లుప్తంగా

బైక్‌పై విజయవంతంగా శబరిమల యాత్ర


స్వగ్రామానికి చేరిన మాలధారులు

కారేపల్లి: మోటర్ సైకిల్‌పై సుమారు 3 వేల కి.మీ. మేర ప్రయాణించి శబరిమల యాత్రను విజయవంతంగా ముగించిన మాలధారులు గురువారం స్వస్థలానికి చేరారు. మండలంలోని గుంపెళ్లగూడెంకు చెందిన బానోతు రమేష్, గుగులోతు శ్యామ్ బైక్‌పై శబరిమల యాత్రకు బయలుదేరారు. అక్కడ ఇరుముడి చెల్లించి స్వామిని దర్శించుకున్నాక తిరిగి గ్రామానికి వచ్చారు.

నేడు, రేపు తెలంగాణ రైతు సంఘం దీక్షలు

వైరా: రైతుల సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్‌తో 46 రోజులుగా నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న రైతు నేత జగ్జీత్ సింగ్ దలైవాల్‌కు మద్దతుగా జిల్లాలో శుక్ర, శనివారం నిరసన దీక్షలు చేపట్టనున్నట్లు తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు తెలిపారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని గండగలపాడులో గురువారం ఆయన మాట్లాడారు. కేంద్రం జగ్జీత్‌సింగ్ దీక్షపై స్పందించే వరకు ఆందోళనలు కొనసాగుతాయని తెలిపారు. ఈ సమావేశంలో గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం, నాయకులు మల్లెంపాటి రామారావు, చింతనిప్పు చలపతిరావు, రవి, కృష్ణ, మణి, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

తహసీల్ సందర్శన

ఏన్కూరు: స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని కల్లూరు ఆర్డీఓ రాజేందర్ గౌడ్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా సీతారామ ప్రాజెక్టు పనుల ప్రగతిపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సీతారామ లింకు కెనాల్ ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సీహెచ్ శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షుడిగా నాగులు



తల్లాడ: బీజేపీ మండల అధ్యక్షుడిగా చల్లా నాగులు గురువారం ఎన్నికయ్యారు. ఈ మేరకు పార్టీ జిల్లా ఎన్నికల అధికారి పాపారావు చల్లా నాగులు ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా నాగులు తనకు ఎన్నికకు సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

సేవలు అభినందనీయం


మాట్లాడుతున్న ఎంఈఓ ప్రభాకర్

మధిర: మాటూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మధిర హై కేర్ ఆస్పత్రి యాజమాన్యం అందించిన ఉచిత వైద్యసేవలు అభినందనీయమని ఎంఈఓ ప్రభాకర్ అన్నారు. గురువారం పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం హెచ్‌ఎం చెరుపల్లి శ్రీహరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్ నవీన్ రెడ్డిని, ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ జంగా ప్రవీణ్ రెడ్డిని సన్మానించారు. ఉపాధ్యాయులు సాయి కృష్ణమాచార్యులు, శ్రీనివాసరావు, ప్రసాద్‌రావు, చౌడవరపు సునీత, షేక్ ఇబ్రహీం, శ్రీనివాస్‌రెడ్డి, వరప్రసాద్, ఇస్సాక్ ఉన్నారు.

ఘనంగా ఇరుముడి

కారేపల్లి: మండలకేంద్రంలోని శ్రీ షిరిడీ సాయి బాబా మందిరం, సామ్యతండాలోని శ్రీప్రసన్నాంజనేయ దేవాలయం, గుడితండా గ్రామంలోని శ్రీ సీతారామంజనేయ స్వామి దేవాలయాల్లో అయప్ప మాలధారుల ఇరుముడి కార్యక్రమాలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

కాంగ్రెస్‌లో చేరిక..


పార్టీలో చేరిన వారితో దయానంద్

పెనుబల్లి : మండల పరిధిలోని వీయంబంజర్ మాజీ సర్పంచ్ భుక్యా పంతులీ, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి భుక్యా ప్రసాద్ ఎమ్మెల్యే మట్టా రాగమయి, నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆధ్వర్యంలో 30 మందితో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ ఎంపీటీసీ వంగా ఝాన్సీ నిరంజన్, కిరణ్‌కుమార్, మేకతొట్టి కాంతయ్య, రమేష్, సత్యం, తేజావత్ బాజీ నాయక్, భుక్యా శంకర్ నాయక్ ఉన్నారు.

యూరియా వర్రీ..



యాసంగిలో అన్నదాతల ఇక్కట్లు

- దిగుబడిపై ప్రభావం పడుతుందని ఆందోళన
- పట్టించుకోని అధికారులు
- సకాలంలో అందించాలని వేడుకోలు


జగన్నాథపురంలో సాగుచేసిన మొక్కజొన్న పంట

చింతకాని: యాసంగి సాగును ప్రారంభించిన రైతులకు యూరియా కొరత తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది. పంటలకు అవసరమైన ఎరువులను సకాలంలో అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటలకు ఎరువులను సకాలంలో వేయకపోవటంతో దిగుబడిపై ప్రభావం చూపుతుందని రైతులు వాపోతున్నారు. అధిక వర్షాలతో వానాకాలంలో సాగుచేసిన పంట దెబ్బతిని దిగుబడి రాక రైతులు తీవ్రంగా నష్టపోయి పత్తి స్థానంలో యాసంగిలో రైతులు మొక్కజొన్న పంటను సాగుచేస్తున్నారు. మండల వ్యాప్తంగా ఇప్పటికే 23,500 ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగుచేస్తున్నారు. అంతేకాకుండా యాసంగిలో సుమారు 400 ఎకరాల్లో వరి పంటను రైతులు సాగుచేస్తున్నారు. యాసంగిలో సాగుచేస్తున్న మొక్కజొన్న, వరి పంటలకు సుమారుగా 4 వేల టన్నుల యూరియా అవసరం ఉంది. మండలంలో మొక్కజొన్న పంటను అధిక విస్తీర్ణంలో సాగు చేస్తుండటంతో యూరియా అవసరం పెరిగింది. పంటలకు అవసరమైన సమయంలో ఎరువులను అందించలేకపోతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.

పెరిగిన వినియోగం..

గతేడాదితో పోల్చుకుంటే మండలంలో యూరియా వినియోగం గణనీయంగా పెరిగింది. ఎరువులపై సబ్సిడీ ఎత్తివేయడంతో యూరియా ధరకు, మిగతా ఎరువుల ధరలకు మధ్య వ్యత్యాసం భారీగా పెరిగింది. పెరిగిన ధరలతో కాంప్లెక్స్ ఎరువులు కొనలేక, పైరుకు ఏదో ఒక ఎరువు వేయాలన్న ధోరణితో రైతులు యూరియా వైపు మొగ్గుచూపుతున్నారు. పంటలకు సరైన సమయంలో ఎరువులను వేయకపోతే దిగుబడి తగ్గుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

రెండే సొసైటీలు..

మండలంలో చింతకాని, నాగులవంచ ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలు రెండున్నాయి. చింతకాని సొసైటీ పరిధిలో 18 గ్రామాలు, నాగులవంచ సొసైటీ పరిధిలో 8 గ్రామాలున్నాయి. మండలంలో ఉన్న ఎరువుల డీలర్లకు యూరియా సరఫరాలను నిలిపివేయటంతో రైతులు సొసైటీలకు వచ్చేటువంటి యూరియాపైనే ఆధారపడాల్సి వస్తుంది. యాసంగి సీజన్‌కు సంబంధించి ఇప్పటివరకు చింతకాని సొసైటీకి 180 టన్నులు, నాగులవంచ సొసైటీకి 200 టన్నుల యూరియా మాత్రమే సరఫరా అయింది. చింతకాని సొసైటీ పరిధిలో ఎక్కువ గ్రామాలు ఉండటంతో సొసైటీకి వచ్చే కొద్దిపాటి యూరియా అందుబాటులో ఉన్న రైతులకు మాత్రమే దొరుకుతుంది. శాస్త్రీయంగా పంటలపై వాడే ఎరువుల కంటే రెండింతలు ఎక్కువగానే ఎరువులను పంటలపై రైతులు వినియోగిస్తారు. యూరియా కొరతతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు వాపోతున్నారు.

కొరత నివారించాలి..



అధికారులు యూరియా కొరతను నివారించాలి. పంటలకు సకాలంలో ఎరువులను అందించలేకపోతే పంటల దిగుబడి తగ్గుతుంది. అదును తప్పిన తర్వాత ఎరువులను వేసినా ఆర్థికంగా నష్టం తప్ప ప్రయోజనం ఉండదు. యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.

– కాశిబోయిన శ్రీనివాసరావు, మత్కేపల్లి

ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలి



మండలంలో 26 గ్రామాలకు రెండే సొసైటీలు ఉన్నాయి. చింతకాని సొసైటీ పరిధిలో ఉన్న గ్రామాల రైతులకు యూరియా అందటం లేదు. చింతకాని సొసైటీ పరిధిలోని గ్రామాల రైతులందరికీ ఎరువులు అందే విధంగా అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలి.

– ఎరుకలబోయిన శ్రీను, మత్కేపల్లి

కొరత లేకుండా చూస్తాం..



యాసంగిలో పంటలకు సుమారు 4 వేల టన్నుల యూరియా అవసరం ఉంటుంది. నాగులవంచ సొసైటీలో పరిధిలో రైతులకు ఇబ్బంది లేదు కానీ చింతకాని సొసైటీ పరిధిలో ఎక్కువ గ్రామాలు ఉండటంతో ఇబ్బంది కలుగుతుంది. ఇబ్బంది లేకుండా యూరియాను అందించేందుకు కృషి చేస్తాం.

– ఎస్.మానస, ఏఓ, చింతకాని

విద్యుత్‌ను పొదుపుగా వాడుకోండి


ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించిన డీఈ, తదితరులు

కొణిజర్ల: రానున్న వేసవి దృష్ట్యా వినియోగదారులు విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని ఖమ్మం డీఈ(ఆపరేషన్స్) నంబూరి రామారావు సూచించారు. మండలంలోని పెద్దగోపతి సబ్‌స్టేషన్ పరిధి అన్నవరం, అనంతారం, పెద్దమునగాలకు మెరుగైన విద్యుత్ సరఫరా కోసం రూ.8.50 లక్షల వ్యయంతో నాలుగు సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటుచేశారు. వీటిని గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ తిలక్, ఏఈ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వితరణల వెల్లువ..

ఆలయానికి రూ.30 వేలు..

తల్లాడ: మండలంలోని కలకొడిమ రామాలయంలో నవగ్రహాల నిర్మాణానికి గురువారం రూ.30 వేలు వితరణగా అందజేశారు. కుర్నవల్లి గ్రామానికి చెందిన శీలం రాఘవరెడ్డి, వాణి దంపతుల కుమార్తె ఎన్‌ఆర్‌ఐ భావన నగదును ఆలయ కమిటీ చైర్మన్ దిరిశాల దాసురావుకు అందజేశారు. దిరిశాల చిన్న నరసింహారావు, చింతనిప్పు భద్రయ్య, షేక్ హుస్సేన్, దిరిశాల వెంకటయ్య, వడ్డే కృష్ణవేణి, పుష్పావతి, వడ్డే వెంకటయ్య, శ్రీను పాల్గొన్నారు.


తల్లాడ: నగదు అందజేస్తున్న దాతలు

విద్యార్థుల అల్పాహారానికి..

కల్లూరురూరల్: మండలంలోని చిన్న కోరుకొండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు మాజీ ఎమ్మెల్యే కట్టా వెంకటనర్సయ్య జ్ఞాపకార్థం మాజీ జెడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్ రూ.12 వేలు అందజేశారు. వెంకటనర్సయ్య కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


కల్లూరురూరల్: విద్యార్థుల అల్పాహారానికి..

పంచాయతీకి ఫ్రీజర్..

ముదిగొండ: మండలపరిధిలోని వల్లాపురం పంచాయతీకి తాటికొండ నారాయణ, గౌరమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు తాటికొండ అనంతయ్య, రమేష్, వెంకటేశ్వర్లు రూ.1,10,000 విలువైన ఫ్రీజర్‌ను గురువారం వితరణగా అందజేశారు. తహసీల్దార్ సునీత ఎల్జిబెత్, ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి, మాజీ ఎంపీటీసీ తాటికొండ విజయ, పంచాయతీ కార్యదర్శి అనిల్ పాల్గొన్నారు.


ముదిగొండ: ఫ్రీజర్ అందజేత..

విద్యార్థులకు స్టడీ మెటీరియల్..

మధిర: మధిర మండల పరిధిలోని చిలుకూరు ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు స్వేచ్ఛ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. సంస్థ కార్యదర్శి డాక్టర్ చల్లా కోటయ్య, హెచ్‌ఎం ప్రమీల, సంస్థ డైరెక్టర్ భానుచందర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: మండలంలోని రేమిడిచర్ల ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు స్వేచ్ఛ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ కార్యదర్శి డాక్టర్ చల్లా కోటయ్య స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. సంస్థ డైరెక్టర్ నాళ్ల భానుచందర్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. హెచ్‌ఎం కొలికపోగు శ్రీనివాసరావు ఉపాధ్యాయులు, సిబ్బంది యరమల


నగదు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

వెంకట్రామిరెడ్డి, ఐనపనూరి పుల్లమ్మ, రాంబాబు, ఫణికుమార్, మోదుగ సతీష్, షేక్ నజీర్ ఉన్నారు.

ఆడిటోరియం విద్యుదీకరణకు..

మండలంలోని బనిగండ్లపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 1979– 1981 బ్యాచ్ పూర్వ విద్యార్థులు బచ్పన్ గ్రూప్ పేరుతో కళాశాలకు ఆడిటోరియం విద్యుదీకరణ నిమిత్తం రూ. 15 వేల నగదు ప్రిన్సిపాల్ రవికుమార్‌కు అందజేశారు. వేమిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, జూపూడి లక్ష్మణరావు, పూర్ణచంద్రరావు తదితరులున్నారు.


మధిర: స్టడీ మెటీరియల్ పంపిణీ..


ఎర్రుపాలెం: మెటీరియల్‌తో విద్యార్థులు..

పండ్రేగుపల్లి ఆనకట్ట పరిశీలన

ముదిగొండ: మండలంలోని పండ్రేగుపల్లి, యడవల్లిల్లో జల వనరుల శాఖ ఎస్‌ఈ వాసంతి గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా పండ్రేగులపల్లి ఆనకట్ట తదితర ప్రాంతాలను పరిశీలించగా సాగునీటి సమస్యలను రైతులు ఆమెకు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్‌ఈ మాట్లాడుతూ ఆనకట్ట పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే, యడవల్లిలోని పోలినేని చెరువును ఎస్సారెస్పీ జలాలతో నింపేలా కృషి చేస్తామన్నారు. ఈఈ రామకృష్ణ, డీఈ పెద్దరాంబాబు, ఏఈఈ మంగు, రైతులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఏన్కూరు: ఆశావర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఏర్పుల రాములు డిమాండ్ చేశారు. ఈ మేరకు వైద్యాధికారి బి.రాములకు గురువారం వినతిపత్రం అందజేశారు. యూనియన్ జిల్లా కార్యదర్శి బాణోతు అమల, మండల కార్యదర్శి అనురాధ, స్వాతి, భవాని పాల్గొన్నారు.

సత్తా చాటుతాం..

సత్తుపల్లిరూరల్: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసొచ్చే శక్తులను కలుపుకుని కూటమితో పోటీ చేసి సత్తా చూపిస్తామని టీడీపీ జిల్లా అధ్యక్షుడు వాసిరెడ్డి రామనాథం అన్నారు. సత్తుపల్లి టీడీపీ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్టీ సభ్యత్వ నమోదులో రాష్ట్రంలో ఖమ్మం జిల్లా ద్వితీయ స్థానంలో ఉందన్నారు. పార్టీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్, జిల్లా నాయకులు కాకర్ల రంగారావు, పోట్రు రామారావు, వినుకొండ రమేష్, మల్లూరు మోహన్, అప్పయ్య చౌదరి, మురళీరెడ్డి, శ్రీను, అప్పారావు పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

చింతకాని: మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు సీసీ రోడ్డుకు గురువారం శంకుస్థాపన చేశారు. సీసీ రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, నాయకులు మడుపల్లి భాస్కర్, కొప్పుల గోవిందరావు, బండి కొరివీరయ్య, నాగభూషణం, గోదా రామారావు, వెంకటేశ్వర్లు, బండి లక్ష్మీపతి, రాములు, తిరపయ్య, బండి హరీష్ పాల్గొన్నారు.

13న ముగ్గుల పోటీలు

కొణిజర్ల: మండలంలోని పల్లిపాడులో ఫ్రెండ్స్ యూత్ వారి ఆధ్వర్యంలో ఈనెల 13న ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు యూత్ అధ్యక్షుడు తాటిపల్లి సుధీర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రథమ బహుమతి రూ.5000, ద్వితీయ బహుమతి రూ.3 వేలు, తృతీయ బహుమతి రూ.2 వేలు విలువ గల పట్టుచీరలతో పాటు 10 కన్సోలేషన్ బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

స్థానిక సంస్థల్లోనూ గెలిపించండి

- ఎమ్మెల్యే రాగమయి


సత్తుపల్లిటౌన్: ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

సత్తుపల్లిటౌన్: రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యాన కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌ను గెలిపించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి పిలుపునిచ్చారు. పట్టణంలోని ద్వారకాపురి కాలనీలో సింగరేణి మినరల్‌వాటర్ ప్లాంట్‌ను గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ తోట సుజలరాణి, కౌన్సిలర్ ఎండి.సలీమాఖాతూన్, గఫార్ ఖాన్, చల్లగుళ్ల నర్సింహారావు, దూదిపాల రాంబాబు, గాదె చెన్నారావు, చల్లగుండ్ల కృష్ణయ్య, ఎండి.కమల్‌పాషా, పింగళి సామేలు, కంటే నాగలక్ష్మి, సింగరేణి పీఓ ప్రహ్లాద్, ద్రోణంరాజు మల్లికార్జున శర్మ, షరీఫ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభం..

కల్లూరురూరల్: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా కల్పిస్తున్న సేవలను లబ్ధిదారులు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే రాగమయి కోరారు. మండలంలోని పుల్లయ్య బంజరు గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని గురువారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి ప్రారంభించారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కల్లూరు ఏసీడీపీఓ రత్తమ్మ, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, తహసీల్దార్ పులి సాంబశివుడు, ఎంపీడీఓ దాసరి చంద్రశేఖర్, ఏసీడీపీఓ ప్రైమ్‌మినిస్టర్ బేగం, కాంగ్రెస్ నాయకులు రంగు లక్ష్మణరావు, బుర్రి వీరయ్య, కిష్టంశెట్టి ఏడుకొండలు, జక్కుల కృష్ణయ్య, భాగం ప్రభాకర్‌చౌదరి, పాపబత్తిని నగేష్, పెద్దబోయిన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తల్లాడ: మండలంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. తల్లాడ, గొల్లగూడెంలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన, శివాలయం వీధిలో క్యాటిల్ షెడ్ నిర్మాణానికి భూమి పూజ చేసి నారాయణపురం ఎస్సీ కాలనీలో క్యాటిల్ షెడ్‌ను ప్రారంభించారు. తల్లాడ పంచాయతీ కార్యాలయం వద్ద సీసీ కెమెరాలను ప్రారంభించారు. రింగ్‌రోడ్డు సెంటర్‌లో వాటర్ ఫౌంటెన్‌ను ప్రారంభించారు. ఎంపీడీఓ చంద్రమౌళి, ఎస్సై కొండల్‌రావు, ఎంపీఓ శ్రీదేవి, ఏపీఓ కోటయ్య, ఈఓ కృష్ణారావు, నాయకులు కాపా సుధాకర్, రఘుపతిరెడ్డి, కిషోర్, రాయల రాము, బ్రహ్మారెడ్డి, డి.వీరారెడ్డి, శ్రీనివాసరెడ్డి, లక్ష్మీరెడ్డి, వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక అభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్యే రాందాస్‌నాయక్


టీ స్టాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాందాస్

కారేపల్లి: మహిళా ఆర్థిక స్వావలంభనే ఇందిరా మహిళా శక్తి పథకం లక్ష్యమని, మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి అని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అన్నారు. కారేపల్లిలోని మండల పరిషత్ కార్యాలయాల సముదాయ ప్రాంగణంలో ఇందిరా మహిళా శక్తి కింద రూ.1.35 లక్షలతో స్త్రీ టీస్టాల్, తొడితలగూడెంలో రూ.1.39 లక్షలతో నాటుకోడి పిల్లల పెంపకం ఫాం యూనిట్లను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. రూ.20 వేల కోట్ల అదనపు బడ్జెట్‌తో ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబం దోచుకుందన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం కోసం పలు సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సురేందర్, డీటీ లక్ష్మి, ఐకేపీ ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు, ఎంఈఓ జయరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పగడాల మంజుల, తలారి చంద్రప్రకాశ్, అడ్డగోడ ఐలయ్య, బాణోతు దేవ్లానాయక్, ఇమ్మడి తిరుపతిరావు, మేదరి టోనీవీరప్రతాప్, పెద్దబోయిన ఉమాశంకర్, సురేందర్ మనియార్, ఈశ్వరీనందరాజ్, మేదరి రాజా, హీరాలాల్, హనీఫ్, షేరు, షఫీ, కడియాల సుధాకర్, యాకూబ్ అలీ, సత్యనారాయణ పాల్గొన్నారు.

రుణాలు సకాలంలో చెల్లించాలి


మాట్లాడుతున్న హనుమంతరెడ్డి

చింతకాని: బ్యాంక్‌ల నుంచి తీసుకున్న వ్యవసాయ పంట రుణాలను రైతులు సకాలంలో చెల్లించాలని, కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న 3 శాతం వడ్డీ రాయితీని పొందాలని యూనియన్ బ్యాంక్ ఖమ్మం రీజనల్ మేనేజర్ హనుమంతరెడ్డి అన్నారు. మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామంలో గురువారం ఖాతాదారులకు బ్యాంక్ లావాదేవీలపై నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఎలాంటి తనఖా పెట్టకుండా వ్యవసాయ రుణపరిమితి రూ.2 లక్షల వరకు పెంచిందన్నారు. అనంతరం రీజనల్ మేనేజర్‌ను గ్రామస్తులు సన్మానించారు. ఈ సమావేశంలో యూనియన్ బ్యాంక్ వ్యవసాయ రుణాల ఇన్‌చార్జ్ లక్ష్మీనర్సయ్య, బస్వాపురం బ్రాంచ్ మేనేజర్ దయాకర్, సిబ్బంది బాలకృష్ణ, వెంకటాచారి, షంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత దంత వైద్యశిబిరం


పరీక్షలు నిర్వహిస్తున్న రోజారమణి

కల్లూరు: స్థానిక ప్రాథమిక పాఠశాలలో గురువారం ఉచిత దంత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యురాలు కిన్నెర రోజారమణి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి బ్రష్‌లు, పేస్ట్‌లు అందచేశారు. తనకు చదువు చెప్పిన గురువు హెచ్‌ఎం వాసిరెడ్డి నాగపద్మను సన్మానించారు. వరకా రామారావు, రమాదేవి, వెంకటేశ్వరరావు, చల్లా అనితకుమారి, ఫణి శంకర్‌రెడ్డి, వేణి ఉన్నారు.

బాబా ఆలయాల్లో పూజలు

ఎర్రుపాలెం: మండలంలోని తక్కెళ్లపాడు, భీమవరం, ఎర్రుపాలెం గ్రామాల్లోని శ్రీ సాయిబాబా ఆలయాల్లో గురువారం అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పంచామృతాలతో అభిషేకాలు, కర్పూర హారతులిచ్చి పూజలు నిర్వహించారు. మండలకేంద్రంలోని ఆలయంలో భక్తులకు గంధం రాధాకృష్ణ-నాగమల్లేశ్వరి దంపతులు అన్నదానం చేశారు. కమిటీ సభ్యులు కంచర్ల వెంకటస్వామి, సుబ్బారావు, సత్యనారాయణ ఉన్నారు.

క్యాలెండర్లు ఆవిష్కరణ..

పెనుబల్లి : గొర్రెల మేకల సంఘం నూతన సంవత్సరం 2025 క్యాలెండర్‌ను మండల పరిధిలోని మర్లకుంటలో జీఎంపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు మామిళ్ల వెంకటేశ్వర్లు చేతుల మీదుగా గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తామంటూ రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చి మోసం చేస్తుందన్నారు. జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతిరావు, మండల ఉపాధ్యక్షులు కొప్పుల నారాయణ, ఆ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

చింతకాని: మండల పరిధిలోని చిన్నమండవ గ్రామంలో లబ్ధిదారులకు గురువారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అనారోగ్యంతో బాధపడుతున్న గ్రామానికి చెందిన గుండ్ల రజిత, గుడిది సత్యనారాయణ, దోకుపర్తి నాగభూషి, లింగం వెంకటనర్సమ్మలకు డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క సిఫార్సుతో మంజూరైన రూ.1.89 లక్షల చెక్కులను అందజేసినట్లు తెలిపారు. నాయకులు మడుపల్లి భాస్కర్, పర్చగాని సతీష్, వెంకటరాములు, వలపట్ల రమేష్, మరీదు రామకృష్ణ, పర్చగాని సీతయ్య, రఘుపతి, మరీదు భాస్కర్‌రావు, అప్పారావు, శ్రీను, వెంకటేశ్వర్లు, రాము, కోటయ్య, నాగభూషి, సత్యం, కృష్ణ, నాగరాజు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

ఎర్రుపాలెం: మండలంలోని జమలాపురం గ్రామంలో సంక్రాంతి సందర్భంగా జేపీఎల్ మెగా క్రికెట్ టోర్నమెంట్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన రెండు రాష్ట్రాల స్థాయి క్రికెట్ పోటీలను ఎస్సై పి.వెంకటేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ముల్పూరి శ్రీనివాసరావు, తుళ్లూరి కోటేశ్వరరావు, నన్నపనేని రామారావు, బాణోతు శ్రీనివాసరావు, మేడా భానుప్రతాప్, భుక్యా వెంకటేష్, గౌసుద్దీన్, తదితరులు ఉన్నారు.

సోలార్‌ప్లాంట్ల ఏర్పాటుకు సన్నాహాలు


స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ఏన్కూరు: మండలంలో సోలార్ పవర్‌ప్లాంట్ల ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. దీనికోసం అధికారులు స్థలసేకరణకు గురువారం చర్యలు చేపట్టారు. ఏన్కూరు, నాచారం, జన్నారం, తిమ్మారావుపేట గ్రామాల్లో సబ్‌స్టేషన్లు ఉండగా ఒక్కో సబ్‌స్టేషన్‌కు అనుబంధంగా సోలార్‌ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నారు. తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీఓ సకినాల రమేష్, విద్యుత్ ఏఈ ఉమకాంత్, ఏపీఎం వెంకట్రావు పాల్గొన్నారు.